అభాగిని

శ్రీ వి. దుర్గా ప్రసాదరావు

కథ

బెడ్‌రూమ్ లైటు కిరసనాయిల్ హౌమంలో కొడిబారి ఆరిపోయింది. లైటవెన్నెల పొంగి వెల్లివిరిసినట్లుగా కాస్తూ, కిటికీ చువ్వలలోనుంచి కొద్దిగా లోపలికి పరిగడి గదిలో చీకట్లను కొద్దిగా తొలగించబోయి వృద్ధిచేస్తోంది. క్షీరసముద్రంలోని కౌరాగృహంలాగుంది ఆగది.

"కలకంఠికంట కన్నీరొలుకని"నాడే నిరియింటి నుంచినొల్లక ఉన్నది. నేడాలోటు కూడా తీరింది భుజాస్కందము వేడికన్నీటితో తడుస్తూంటే రెండవ చేత్తో కనుకొనలు తుడుస్తూ కేశబంధము నిపురుయా దీర్ఘంగా కిటికీలోనుంచి బైటికి చూస్తున్నాడు. ఓదార్చేందుకు మాటలేక లేవు. ఓదార్పుకు వచ్చిన కన్నీరుకాదు.

ప్రథమ శరత్తులు గడిచాక జీవితమధురవది. మొదటి నాళులు జ్ఞాపకం తెచ్చుకుంటూ బైటికిజూస్తున్నాడు. ఆనాడూ వెన్నెల యిల్లాగే కాస్తోంది. ఈ క్షీరాబ్ధి కన్య, కావాలని, ఆనాడు తనచేతిలోని సంకెళ్లను ఆమె మెడకు తగిలించుకొంది. తల్లదండ్రులు లేని అభాగిని. ఆక్రితం రెండురోజుల క్రింద మధ్యాహ్నం ఆపల్లె టూరిలో దాహాని కాగితే ఈ అప్సరస తనకు దాహం మిచ్చింది. మేనత్తపోషణ. బీదరికం మరి మేనత్త స్థితి ఈ బంధంవదల్చుకొని, కాశీరామేశ్వరాలు పోయి కృష్ణారామా అనుకొందామని మేనత్తతోందర. అనుభవానికి తొందరపడ్డంతగా ఆచరణకు పోషణకు జనం తొందరపడరు కనక ఆ అమ్మాయి తల్లీ తండ్రిలేని తనానికి బీదస్థితికి, పెళ్లిసంబంధాలు రాలేదు. కాస్త ఆప్యాయంగా చూట్లాడుతూ దొరకిన అతిథితో మేనత్త ఊసాదంతా వెళ్లబుచ్చుకొంది. పిల్లకు కష్టంతో చిందిగాని, అతిథి ముఖంలోని సహృదయత్వంతో ఆకష్టం తుడిచిపెట్టుకపోయింది.

తల్లి తండ్రికట్నాలతో తెచ్చిన సంబంధాలని ఇప్పుడు పెళ్లి మిటని తప్పించాడు. చదువయిపోయింది. నిరుద్యోగస్థితి వచ్చింది. కాని ఇంకా బాధకలుగతేలేదు. ఆరోజుల్లో ఈపిల్ల కనబడింది. అప్పటికప్పుడుగా పెళ్లి పూర్తిచేసికొని మేనత్తభారం వదల్చి, కొడల్ని అత్తమామలకు చూపించటానికి తీసికెళ్లాడు. ఆ మొదటిరాత్రి ఆపల్లెటి దొడ్లో వెన్నెలలో ఒక మధుర స్వప్నంగా గడిచిపోయింది. నేడా రాత్రి మనస్సుకు పోలు కలిగించసాగింది.

కట్నాలు అడించినా అడించకపోయినా, సాంప్రదాయాలు, సాముద్రికాలు చూసుకోకుండా తమ ప్రస్తావనేలేకుండా చేసుకొన్న ఈవివాహాన్ని అత్తమామలు హర్షించలేకపోయారు. సహజంగా ఆచిరాకు కొడుకుమీద కాక కోడలిమీదికే పోయింది.

ఏడాది తిరుగకుండా మామగారు మంచంఎక్కి దీర్ఘనిద్రపట్టాడు. తల్లిని తండ్రిని మింగిన అభాగినికి మామగారొకలెక్కా? వాలానాళ్లదాకా తల్లిసోట ఈ మాట కొడుకు వినలేదు. కాని నూటిపోటి మాటల్లో తమ దౌర్భాగ్యస్థితి పర్యావసానం ఈ కోడలు కారణం అని ఆ తత్రప్రతిముఖం కోడలికి ప్రత్యక్షంచేస్తూనేఉంది.

పగలంతా ఉద్యోగాలకోసం కాళ్ళు బలపాలుకట్టేట్టి తిరిగితిరిగి రాత్రి యింటికొచ్చేటప్పటికి, మునుపు మధుర మూర్తిగా ఉన్న భార్య, పగలంతా అత్తతోపడ్డ సమ్మెటపోట్లను రాత్రి భర్తదగ్గర బయల్లకుండా ఉండలేకపోయేది. తన చిరాకే తనకు చాలా ఉండగా పైగొంగళి ఇదొకటి కప్పుకోవలసివచ్చేది.

మొదటిరోజుల గౌరవాలు ఎంతలేదన్నా కొంతన్నా తగ్గాయి. ఆ విషయం ఒకటిరెండు మాటలు తేనూ అనకుండా ఉండలేకపోయేవాడు. కాని ఇంతలో సర్వస్వమూ తేనే అనుకొని ఆలనకి పాలనకి తనతో చెప్పికొన్న మాటలకు ఈసడింపులలో విసిరికొట్టాక్షతో దులిపేసినప్పుడు తన్నునమ్మి, గంగ శంతనుకివెంటవచ్చినట్టుగా, ఆ వరాలన్నా అడుకకుండా, అమాయికంగా తన సంకెళ్ళలోకివచ్చిన ఈ బాల, కంటె చేసుమేసినట్లుగా తనే తన్నమాటలకు కుంచుకుపోతూంటే, మనస్సుకు కష్టంతోచి వెంటనే ఓదార్చేవాడు. కాని ఆ ఓదెకలుకూడా పోయాయి. తల్లి అంటే తగని గౌరవం ఉండేది. ఆవిడనేమీ అనొద్దు అనేవాడు. ఎంతో ఊరొక్కన్నా ఉబ్బుపట్టు మాటలు పోయి దహదారీ తిట్లే పెచ్చయ్యేటప్పటికి కాంతంగానైనా జవాబుచెప్పకుండా ఊరుకోలేకపోయేది. 'నేడు తల్లి బాధాటంగానే. అభాగిని అని తిట్టిదు మొత్తి ఖాసిందని, తన దగ్గిర ఆలనకి చెప్పుకొంది. తన చిరాకులో తేనూ రెండు మాటలు అన్నాడు. నాట నోరుజారిన తర్వాత కాని పశ్చాత్తాపం రాని స్థితి సామాన్యమైపోయి దీర్ఘంగా విచారిస్తూ పడుకొన్నాడు.

తనకు తనే శాంతపడి అతక్కొన్దార్చి పడుకొంది.

ప్రతి ఆఫీసరుచుట్టూ అశ్వద్ధ ప్రదక్షిణాలుచేశాడు. పేపరులో ఉన్న ప్రతి దానికి దరఖాస్తుపెట్టాడు. ఇంటనున్న తల్లి జవ్వారీ అయిపోయింది. భార్యకు మంగళసూత్రాన్నిమించి చేతికొక గాజుల ఒత రెండు కాసులదుంది. ఇంటి కొచ్చేటప్పటికి ఎప్పటి చిరాకు ప్రత్యక్షం. ఆరాత్రి భార్య పొడి దగ్గుకు కారణమడిగాడు. ఇన్నాళ్ల బట్టీచూడటం లేదు. ఆవేళ చూసేటప్పటికి సగానికిలోపుగా ఉంది మనిషి. రెండు నెలల్నుంచి వస్తోన్నదగ్గుకి ఇవాళ కారణమేమిటని జవాబుచెప్పింది. మర్నాడు వైద్యుణ్ణడిగాడు మందులకు వందరూపాయలవుతాయన్నాడు. ముందు పదివొదిలాయ్. డాక్టరుకు ఖర్చుపెట్టవద్దని పట్టుపట్టింది. మొరాయించి మొదటి పద్ధ, అప్పు పుట్టినచోటినుంచి పుట్టిం మక తెచ్చియచ్చాడు. ఆరాత్రి తనచేతిగాజుల జత తీసి అమ్మి ఆ అప్పులుంచుకోవుండా ముందు తీర్చమని పట్టుపట్టింది. చేసేదిలేక తీర్చాడు. మిగిలిన డబ్బుతో మందు కొనవచ్చుననుకొన్నాడు.

పట్టణంనుంచి ఉత్తరం వచ్చింది. మగ్గాటికి ఇంటర్వ్యూకి రావలసిందని తెలపటం యించాడు. తల్లి విషయం తెలుసుకొని, తన నగలన్నీ అయిపోయాయని పైకి గింజుకొంది. అతన్ని పక్కకిపిలిచి. గాజులమ్మిన డబ్బుతో వెళ్లి రాకపోతే తనమీద ఒట్టని భార్య డభాయించింది. ఉద్యోగంవస్తే భార్య సుస్తీకూడ నయం చేయించుకోవచ్చేమో నని నమ్మకం దోచింది. మందులు కొంటం నుక్కి పడింది.

ఇంటర్వ్యూలకి కొత్తగాకుంటే అసలు మందులుకూడా కొనుక్కోకుండా ఇక్కడికి వచ్చేవాడుకాడు. ఉద్యోగానికి, అక్కడ పరీక్షకు కూర్చొన్న అధికారులకు బదర్ బాదరాయణం సంబంధంఅడిగేవాడికి చెప్పేవాడులోకువగా. నీపరాని పేరో ముందు చెప్పెయ్ అన్నట్టుగా ప్రశ్న పరంపర కురిసింది. కావలసిన వాడి కవడికో ముందే పత్రం పూర్తి అయిఉంది. చేతులు జాడించుకొని కొత్తగా కొన్నసూట్లు మడతపెట్టుకొని ఇంటికి వచ్చాడు.

భార్యకు జ్వరతీవ్రం హెచ్చుగాఉంది. గంపెడాశతో మెంగంలో మెగం పెట్టుకొని చూచి "ఏమయిందని" అడిగింది. మెగంవాల్చి కాలేదన్నాడు.

తల్లి సణుసుకు భార్యకే వినబడింది. "నేను అభాగిన్ని. నేను బ్రతికుండగా మీకు దరిద్రం తీరదు. ఉద్యోగం అవదు. నేను చచ్చిపోయాక శుభలక్షణాలు కలదాన్ని పెళ్లిచేసికొని సుఖపడండి" అని వేదనతో అంది.

"ఛా. అల్లా అనవద్దు" అంటూ కాగిలించుకొని నిమిరాడు.

ఆ నిశ్చయంతో ఉందా ఉన్నట్టుగానే చేసింది.

ఏడుపుగుండెలు వ్రకి కుత్తుక కెగదన్ని పోరాడకుండా చేసి బిగించేసింది. ఎవ బిళ్ళాలేనిచోట హోరు హోరుమని ఏడ్చాడు.

పదమూడోనాడు మునుపు పెట్టిన దరఖాస్తులకు జవాబుగా ఉద్యోగానికి ఆర్డరువచ్చింది. అక్కడికక్కడే చించేస్తామనుకొన్నాడు. తల్లివచ్చి ఏమిటని అడిగింది. చెప్పలేక చెప్పాడు. తల్లిముఖంలో ఆనందం ఆపుకోలేకపోయింది. పోయింది. ఉద్యోగమయిందని కాదు. తనదరిద్రం తీరిందని, ఆ ఆనందం తనగుండెల్ని తేల్చేసింది. కాని తల్లికి తన మీద ప్రేమేనే?

వైటికెళ్లాంటే తల్లిపోరుగింటావిడతో అంటూంది.

"దాంతోటే మాదరిద్రంకూడా తీరిపోయింది."

అబ్బా!

గాంధీజీ చెప్పిన మాటలు

కాళేశ్వరరావుగారి ప్రకటన

వర్ధా, మార్చి 14: గాంధీజీతో ఆంధ్రరాయబారులు మాట్లాడిన సంగతులను గురించి తప్పుడువార్త పడిందని రాయబారుల్లో ఒకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరావుగారు ఇలా తెలియజేస్తున్నారు.

ప్రభుత్వాధికారులు పెట్టే సంస్థలుగాని, పెట్టించే సంస్థలుగాని కాంగ్రెసువారి వైఖరి అవంటే ఎలా ఉండాలని మేము గాంధీజీతో చర్చించినట్లు న్నూ సహకారం దేశానికి మేలనుకుంటే తోడ్పడవచ్చునని గాంధీజీ మాతో చెప్పినట్టున్నా కొన్ని పత్రికల్లో పడింది. ఇది కేవలం తప్పుడువార్త. కాంగ్రెస్ కార్యసంఘం ఆమోదంతో కేంద్రంలో జాతీయప్రభుత్వ మేర్పడేవరకు న్నూ కాంగ్రెసు విధానం సహాయనిరాకరణ మే కనుక ఈ వార్తలో తెలిపినమాదిరి ప్రశ్న మేమడగనూలేదు. గాంధీమహాత్ముడు అలాటిజవాబు చెప్పనూలేదు.

సంపెటనరపాలురు

మల్లిఖార్జునదేవరాయలవారి దినములలో పూర్వమందు నెల్లూరి పట్టణమందు రత్నసింహాసనాధీశ్వరుడైన భుజబల వీరవల్లభ సిద్ధదేవచోళ మహారాజులుంగారియొద్ద సమ్మెట కొట్రాజుగారి వంశీకుడైన సమ్మెట సింగరాజు అనే ఆయన ప్రబలుడై సిద్ధవటం తాలూకాలోకొన్ని గ్రామముల యొక్క ప్రభుత్వం చేస్తూవుండెను. మల్లిఖార్జున రాయలవారి యేలుబడి తర్వాతను విజయనగర సింహాసనాధీశ్వరుండైన సాళువ నృసింహదేవరాయలు A D. 1508 పృథివీరాజ్యం చేయుచుండిగాను పైన చెప్పిన సమ్మెట వెంకటరాజు కుమారుడు గురువరరాజు అనే ఆయన కసుబా సిద్ధవటానకు వాయవ్య భాగమందు రెండు పరువుల దూరమున మాచుపల్లె అనే గ్రామానకు దక్షిణ భాగమందు గుండ్లకట్ట, బండ్లమ్మకొండ అనే రెండిటికి సామీప్యమందున పైన చెప్పిన సమ్మెలు గురవరాజు కోటని నిర్మాణం చేయించినాడు. ఇది గాక యిక్కడ ఆగ్నేయభాగమందు ఒక గండి కలదు. ఆగండి అనే ఉభయ పర్వతం నంచి పూర్వవాహిని అయిన పినాకినీనది ప్రవహిస్తున్నది. ఆగండి అంకమరాయిగండి అని చెప్పకుంటూ వున్నారు. ఆగండి యొద్ద ఒక కొండపైన లెట్టిలు పెట్టించి అక్కడ ఒక చౌకీవుంచి గురవరాజు కొంత సైన్యముతో పైన చెప్పిన మాచుపల్లె వద్ది కోటలో వుండి కొన్ని దినములు ప్రభుత్వం చేస్తూ వుండగాను పైన వ్రాసిన నరసింహరాయల తర్వాత ఆయన కొమారుడైన కృష్ణదేవ మహారాయలు విద్యానగర సింహాసనాధీశ్వరుడై రాజ్యం యేలుతూవున్న సమయమందు గురవరాజుయొక్క ప్రభుత్వ వారుణము కృష్ణదేవ మహారాయలు విని సహించక 'యిసుమాలుఖానుడు' అనే కురకను సరదారుడుగా నిర్ణయించి అతనివెంబడి కొంత సైన్యమున్ను యిచ్చి గురవరాజును తగిన శిక్ష చేసి ఆ దేశం స్వాధీనం చేసికొని రమ్మని ఆజ్ఞాపించ యెడల ఆసరదారుడు సైన్యముతో మాచుపల్లెవద్ద గురవరాజువుండే కోట మీదకు నాలుగు దిక్కులను మోర్జాలు వేసి అఘోరమైన యుద్ధముచేసి కోటస్వాధీనం చేసుకొని గురవరాజును పట్టి శిరచ్ఛేదనం చేయించి ఆకోట పడవేయించి అగ్రహారములో తన రాణావుంచి బందోబస్తుచేసి ఆ సరదారుడు మళ్లీ విజయనగరం ప్రవేశించి యావద్వర్తమానం రాయలవారితో మనవి చేసెను. ఈగురవరాజు చాలా దినముల జీవించి యున్నందున ఇతనికి 'తాతగురవరాజు' అని జనులు వాడుకొంటున్నారు. ఈసంపెట గురవరాజు కుమార్లు సంపెటవల కంపనరాజు, ఇతని తమ్ముడు చిన సంగమరాజు అనే వాండ్లు విజయనగరానకుపోయి రాయలవారిని పొడగని కొన్ని దినములు కొచుకొని యుండి వందు నరాయలవారు చాలా అనుగ్రహించి సిద్ధపటం తాలూకు ఇతని స్వాధీనంచేసి సంవత్సరానకు రాయలవారికి కప్పము ఇచ్చి వారి ఆజ్ఞానువర్తిలో నడచుకొనేట్టు నిర్ణయించి పంపించిరి. కుమార అనలకంపమరాజు, చినసంగమరాజు సిద్ధపటానకు వచ్చి కొన్ని దినములు రాజ్యభారం చేస్తూ రాయలవారి ఆజ్ఞానుసారం నడచుకొంటూ వుండెను. తిరువారి కృష్ణదేవరాయలవారి ప్రభుత్వములోనే ఈ నలకంపమరాజు తమ్ముడు చిన సంగమరాజు అనే అతడు శ్రీమన్మహామండలేశ్వర గుమ్మడూరి బైబళదేవరాజుకు పుమ్మళిశగాను మాచుపల్లె గ్రామం ఇచ్చి వుండగా ఆబైబయ్యదేవమహారాజు కడప తిరువేంగళనాథుని దేవదాసియైన కొండసానికి మాన్యముగాను ముట్టుచేసి యిచ్చెను ఈ ప్రకారం యీ గ్రామము మజరావుక్కాయపల్లెలో శాసనం వున్నది. కలంలేదు. సంవత్సరం మాత్రం వున్నది. ఈ సంపెట గురవరాజుగారి వైఫీయతు తాలూకు మజుకూరు పాయకట్టు కసుబా మాచుపల్లెకై ఫీయతులో బాఖలావున్నది. ఈ సిద్ధవటం తాలూకా ఉదయగిరిలో చెల్లుతూ ఉండేది.

(లోకల్‌రికార్డులు వాల్యూం 18)

1, 'రాయరాహుతగండ రాచయేనుగు వచ్చి' అన్న పెద్దపద్యములోని 'సంపెట నరపాలుడు' ఈ యిద్దరున్నదమ్ముల లో నొక్కడు కావలెను.

బ్రిటిష్ ప్రభుత్వము ముందడుగు వేయవలె?

లేనిచో ప్రతిష్టంభన యెన్నటికీ పరిష్కారముకాదు

లండన్, మార్చి 16: కేంబ్రిడ్జి యూనియన్ సొసైటికి జె దిన డి. ఫ్రెంచ మెనుగారు యిచ్చినవరలో భారతదేశమునందు నివశించుటవల్ల కలిగిన అనుభవమును పురస్కరించుకొని నేను లండన్ టైమ్సు పత్రికలో యిట్లు వ్రాయుచున్నారు: గత 5 సంవత్సరముల నుండియు మనము క్రిప్సు ప్రతిపాదనము కు కట్టుబడియుంటిమి. పరస్పరము ఒడంబడికకు రావలసిన దని భారతీయులకు కోరుచుంటిమి. భారతీయులు విఫలప్రయత్నులైరి. మనమును సఫలప్రయత్నుల మైతిమి. భారతదేశ పరిస్థితులు యథాప్రకారముగా నున్నవి. బ్రిటిషు ప్రభుత్వము వారు ముందడుగు వేయనియెడల ప్రతిష్టంభన యెన్నటికి పరిష్కారము కాదు. ప్రధానమంత్రి ఈ కష్టస్థితిని తొలగించునని భారతదేశ శ్రేయోభిలాషులగు మేము యెదురుచూచుచున్నాము ఆయన దూరదృష్టి, ఉదారభావము భారతదేశమును రోంపెలోనుండి పైకి తీయగలదు."

నిజస్థితులను గ్రహించి రాయబారవర్గమునుపంపుటవల్ల చిక్కులు మరింత హెచ్చునని సర్ ఆల్ఫ్రెడ్ వాట్సనుగారు చెప్పినదానితోను, సర్ జఫరుల్లాఖాను సూచనల విషయమై సర్ ఆల్ఫ్రెడ్ చెప్పినమాటతోనుకూడ ఫ్రెంచిమెనుగారు శిరోధరం మచున్నారు. ఏదేని రాజ్యాంగ విధానమును ప్రజలపై బలవంతముగా నంటగట్టుటకు తుపాకుల సహాయ మవసరమని ఆయన చెప్పుచున్నాడు.

స్వాతంత్ర్యమువల్ల ఏమియు పరిష్కారము కాదు

సర్ ఫ్రాన్సిస్ పరల్ అభిప్రాయము

(అమెరికన్ ఆసోసియేటెడ్ ప్రెస్)

న్యూయార్క్, మార్చి 15: "భారతదేశమునకు స్వాతంత్ర్య మొసంగ బ్రిటను అంగీకరించెను. క్రిప్సు ప్రతిపాదనలవల్ల ఈ విషయము ఋజువవుచున్నది. కాని స్వాతంత్ర్య మొసంగుటవల్ల యే సమస్యా పరిష్కారము కాదు' అను అభిప్రాయమును వెలిబుచ్చుచు బ్రిటిషు రాయబారవర్గ సలహాదారుడగు సర్ ఫ్రెడ్రిక్ పరల్ గారు అంగ్లమునూట్లాడ సంఘములో ఈ క్రింది ఉపన్యాసము గావించిరి: భారతదేశమునకు స్వాతంత్ర్య మొసంగినను ముఖ్య సమస్య లన్నియు పరిష్కారము కాకపండ నిలచిపోవును. స్వాతంత్ర్య సిద్ధాంత నిర్వచన మొట్టులన్నను భారతదేశమునకు రాజకీయ స్థిరత్వము, ఆర్థిక సౌభాగ్యము, ఆంతరంగిక భద్రత, అంతర్జాతీయ దేశములమధ్య భద్రముగా నుండుట అవసరమైయున్నవి.

భారతదేశముతో వర్తక వ్యాపారములు సవ్యముగా జరగవలసినయెడ భారతదేశ ప్రభుత్వము బలీయమైదిగాను, స్థిరమైనదిగాను వుండుట అమెరికాతోసహా అన్ని దేశములవారికి ముఖ్యము. యుద్ధాంతర సమయ ప్రపంచ శాంతికిగూడ భారతదేశము కీలకస్థానము. బలీయమగు భారతదేశము ప్రపంచమునందలి యితర దేశములతో కలిసి పనిచేసినయెడల ఆసియా ఆగ్నేయ ప్రాంతమంతటను ఆఫగనిస్థాన్, పర్షియా, అరేబియా దేశములలోను శాంతి నెలకొనును.

బ్రిటిషు సామ్రాజ్యము భారత మహాసముద్ర ప్రాంతమున భద్రతకు కాంతిని నెలకొల్పజాలక పోవచ్చును. ప్రపంచ విమాన సర్వీసులకు భారతదేశము ప్రధాన కేంద్రముగాగూడ నున్నది.

బలీయమగు కేంద్రప్రభుత్వ ముండి ఒట్టియే భారతదేశములో జాతీయతత్వ మభివృద్ధి జెందుచున్నది. భారత రాజకీయ పక్షములు వారందరు యేకీభవించి ఒక రాజ్యాంగ విధానమును తయారుచేయుటత్యావసరము. భారతదేశములో యథాప్రకారముగా నున్న స్థితిని ప్రతిష్టంభంగము కలుగకుండ, నిరవాయం అంతము చేయవలెనని బ్రిటిషువారి ఉద్దేశ్యము. భారతదేశము అధినివేశ ప్రతిపత్తి నంగీకరించుననియు, బ్రిటిషు రాజరికమునకు తలయొగ్గియుండుననియు తలచుచున్నాను. మన జాతివారిని ప్రాచ్యజాతులవారిని ఏకత్రితము జేసి తీసికొని రావిలగునని మనము ఋజువు చేయ గలిగిన యెడల అప్పుడు బ్రిటిషు కామన్ వెల్తు ప్రపంచ ప్రతిష్టాపనమునకు పనికిమాలినది ప్రాతిపదిక కాకపోవచ్చును.

సర్ అల్లాడి కృష్ణస్వామిగారు

చెన్నపురి, మార్చి 17: సర్ అల్లాడి కృష్ణస్వామిగారు యీడు మాసాలుగా మధుమేహం ఎముక విరిగినందుకు చికిత్స పొందుతూ స్వస్థతపొంది ఇవాళ మద్రాసు చేరారు.

మెషినరీ అవసరము

ఒక లంకాషైర్ బాయిలర్ యిది సుమారు 20 అడుగుల పొడవు 6 అడుగుల ఎత్తు, చిమ్నీ, పరికరాలతో బాగుగా పనిచేయుచున్నది అమ్మబడును వివరములకు—

శ్రీ హెచ్. నరసింహయ్య,
మర్చంటు, ఆదోని.

మేము రు. 1,000 సవాలుచేస్తాము

ఒక అద్భుత సృష్టి

WE CHALLENGE Rs 1,000
A WONDERFUL INVENTION
MAGIC RING

మా ఉంగరం మాజికు. మెస్మరిజం పవరు సహాయంలో తయారుచేయబడింది ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవా రెవరైనాసరే ఆరటు తలచుకున్నది ఎంతకష్టమైనదైనాసరే, చేతికి చిక్కునిదైనాసరే, నెరవేరుతుంది. అది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుండైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమందుడు. ఈ ఉంగరం పెట్టుకున్న మనిషికి పురుషుడికైనా, స్త్రీకయినా ఇంకోమనిషి (మగవారైనా, ఆడవైనా) సంపూర్ణంగా లోబడి ఎంటుంది. ఆ రెండోమనిషి ఎంత కఠినహృదయం కలవాడయినా, ఎంత గర్వం కలిగియున్నా, తనకు మిక్కిలి విధేయతగా ఉంటుంది. అసలు తను లేకపోలే ఆమనిషి భరించలేని బాధపడేట్లుంటుంది. మీరు ప్రేమవిషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలోనూ జయంపొందుతారు. కావలసినంత డబ్బు సంపాదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీరు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాటు దీన్ని యోగించి దీని అద్భుతఫలితాలు రూఢిరాజేసి పెట్టండి. ఖరీదు రు. 1-15-0, 3 రు 5 లు. వ్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అధికం. 12 ధర రు. 18 మాత్రమే. 2 (2-102)

పనిచేయలేదని ఋజువైతే ఖరీదు వాపసుచేస్తాం

MOHANI BHANDAR (REGD.), (A.P.M.)
P. B. 233, LAHORE.

ది న్యూనల్ ట్రేడింగ్ కంపని, బొంబాయి, 3.

ఆంధ్ర & దక్షిణదేశాలకు యేజంట్లు:
కే. వి. నారాయణరావు బ్రదర్సు, బెజవాడ.



THE PERFECT INK THAT FLOWS WITH THOUGHTS

ఫౌంటెన్ మరియు మామూలు కలములకు శ్రేష్ఠమైన సిరా. ఎంతటి ఖరీదుగల కలమునకైనా వాడవచ్చును. రవి యింకు మదరాసు.

హోల్ యేజంట్లు ది న్యూస్టార్ & కంపెనీ, 73, నారాయణమొదలివీధి. మదరాసు.

హెమాట్యో పతిక్
గ్లాబ్యూల్సు
భారత్‌హెమాట్యో ఫార్మశీ
పోస్టుబాక్సు-88.

ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు:
Dr. E. Ramagopala Rao.,
సిటీ హోమియోస్టోర్సు,
గుడివాడ (కృష్ణాజిల్లా)

ఒంగోలు పశుప్రదర్శనములు
(ఏప్రిల్ 25 నుండి 29 వరకు)
డబ్లు. ఫ్రీస్టిలీ, C. I. E., I. C. S., (గవర్నరు అధ్యక్షులు) గారిచే ప్రారంభోత్సవము జరుపబడును.
వస్తుప్రదర్శనములకు స్టాల్సుకై త్వరపడుడు.
వివరములకు.
Tel: "Cattle" కార్యదర్శి, ఒంగోలు.

సుఖప్రసూతి
ఇది గర్భిణులకు ఆప్తబంధువు. అప్రసవదోషము, గర్భస్రావము మున్నగు విపత్తులను పరిహరించి సుఖప్రసవమును కలిగించును. పల్లిశిశువుల ఆరోగ్యమును సంరక్షించును. గర్భసంరక్షణ దేషణములలో అద్వితీయమైనది
మలబార్ అయుర్వేదిక్ స్టోర్సు
107 బ్రాడవే, మదరాసు.

మదనకామేశ్వర లేహ్యం
మేహం, నిస్సారత, పక్షవాతము, అతిమూత్రము మొదలగు వాటిని నిర్మూలించి, బలమును కలిగించును. 20 గ., డబ్బి రు 2.
పాలసుగంధి లేహ్యం: సర్వమేహం క్షీణస్వాప్నులు మేహపాడలు మొదలగునవి తగ్గి రు 2 300 కొపరములుగల బ్యాట్లాను ఉచితం. పోస్టేజి ప్రత్యేకం
పి. శి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

BALANCE
AND THE BALANCE WHEEL



బ్యాలెన్సు బరువు, హెయిర్ స్ప్రింగుబలము, 'టైము' సరిగామూపుటకు సరియైన రేషియోలో వుండవలెను. 'వెస్టెండు' గడియారములలో. బరువులోను పరీక్షలోను యెంతో శ్రద్ధవహించవలసిన, యీ ముఖ్య భాగములు, ప్రపంచములో నిపుణులైన గడియారపు పనివారిచే తయారుచేయబడియున్నవి. 'వెస్టెండ్' గడియారాలు మొదటి నుండి చివరవరకుమిక్కిలి ఆధునికమైన పద్ధతులలో నిర్మింపబడును. వాడబడు పరికరములు శ్రేష్ఠమైనవి. గొప్ప పనితనమునకు గ్యారంటీ యివ్వబడును. అందువల్లనే 'వెస్టెండ్' గడియారము నమ్మకముగా చిరకాలము పనిచేయు గడియారము.

ఇటీవలి రేపరు కంట్రోలు ఆర్డరువల్ల, క్వాటలాగు పంపలేకపోవుటలేదని తెలుపుటకు చింతిల్లుచున్నాము.

రవాణాలు సరిగా లేనందున, ప్రకటించినరకాలన్ని సప్లయి చేయలేకపోవచ్చును. మాస్టాకులో సరుకువున్నంతవరకు ఆర్డర్లు నిర్వహింపబడును.

WEST END WATCH Co
BOMBAY CALCUTTA

అద్దకము వస్తువులు
రాణీ బ్రదర్స్, మధుర
టర్కీ రెడ్ ఆయిల్ | బ్రిన్‌తాల్ సోప్
మోనోపిల్ ఆయిల్ | మోనోపిల్ సోప్
నూలు, బట్టలకు రంగువేయుటకు ప్రింటింగుకు శ్రేష్ఠమైనవి.
డిస్ట్రిబ్యూటరు:
ఆర్. ఏ. సుబ్బరాం,
రాంనాడ్ రోడ్ : : : : : : మధుర.
అమ్మకం యేజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయుము.

గనోర్వాన్
అన్నిసెగలనుఅద్భుతముగతగ్గించును
ఇతరౌషధములకంటెమంచిదర్శిస్తు
ఈశ్వరఫార్మసీ, పోబా 127 మద్రాసు
అన్ని మందుల దుకాణములలోను దొరకును.